VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 01-03-2024 సంపుటి : 06 సంచిక : 172 పేజీలు : 8 వెల : రూ 3-00

# మోదీ సర్కార్ గుడ్ న్యూస్..



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం సూర్యఘర్ యోజనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.దేశవ్యాప్తంగా సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత్ విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించారు. 2025 నాటికి ప్రతి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం మీద రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ పథకంతో పేదలకు ఏడాదికి రూ.18 వేల వరకు లబ్ది చేకూరుతుందని కేంద్ర మంతి అనురాగ్ ఠాకూర్ వివరించారు. సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేం

## కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలివే..

దుకు.. ఈ పథకానికి రూ.75021 కోట్ల నిధులు కేటాయించారు. ఈ పథకాన్ని ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. అంతేకాకుండా.. చిప్ ఎకోసిస్టమ్ కోసం రూ. 1.26 లక్షల కోట్ల సంచిత పెట్టుబడికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 1.26 లక్షల కోట్ల విలువైన చిప్ ఎకోసిస్టమ్ కోసం సంచిత పెట్టుబడిని కేంద్రం ఈరోజు ఆమోదించిందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. ధొలేరా యూనిట్ రూ. 91,000 కోట్లు, అస్సాం యూనిట్ రూ. 27,000 కోట్లు, సనంద్ యూనిట్ రూ. 7,600 కోట్లుగా నిర్ణయించారు.గుజరాత్‌లోని సనంద్‌లోని మూడవ చిప్ ఫ్యాబ్ యూనిట్‌లో, అఉ పవర్, జపాన్‌కు చెందిన పునరుజ్జీవన సంస్థలు రోజుకు 15 మిలియన్ చిప్‌లను ఉత్పత్తి చేస్తాయి, ఉత్పత్తి చేస్తాయని వివరించారు. అస్సాంలో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ యూనిట్‌లో టాటా రూ.27,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. చాలా పెద్ద ఆటో కంపెనీ లు ఈ ప్లాంట్ చిప్‌లను ఉపయోగిస్తాయని, ఇది రోజుకు 48 మిలియన్ చిప్‌లను ఉత్పత్తి చేస్తుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.భారతదేశంలో ప్రధాన కార్యాలయంతో ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబిసిఎ) ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

# కాపులపై సిఎం జగన్‌కు ప్రత్యేక శ్రద్ధ

## రూ. 25 కోట్ల విలువైన భూమి కేటాయింపు
## కాపుభవన్ భూమిపూజలో వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం,ఫిబ్రవరి29 ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కాపులది కీలక పాత్ర అని.. కాపుల పట్ల సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలో కాపు సామాజిక భవనం భూమి పూజా కార్యక్రమంలో సుబ్బారెడ్డితో పాటు మంత్రులు, పార్టీ కీలక నేతలు పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ కాపుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కాపులకు రూ. 25 కోట్లు భూమి కేటాయించడమమే ఇందుకు నిదర్శనం. అదీ విశాఖ నడిబొడ్డున.. హైవే పక్కన 50 సెంట్లు కేటాయించడం సంతోషంగా ఉంది. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కాపులది కీలక పాత్ర. కాపులతో



పాటు యాదవుల సామాజిక భవనం నిర్మాణం కోసం కూడా 50 సెంట్ల భూమి కేటాయించారు. రాజ్యసభ నిధుల నుంచి కాపు, యాదవ సామాజిక భవనాలకు కోటి రూపాయలు ఖర్చు చేస్తాను అని ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. రూ. 25 కోట్లు విలువైన 50 సెంట్లు భూమిని కాపు భవనానికి సీఎం జగన్ కేటాయించారు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తాం. విశాఖ నగరంలో ఇప్పటికే అనేక కళ్యాణ మండపాల నిర్మాణం పూర్తి చేశాం. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున 31మంది కాపులు పోటీ చేసేందుకు సీఎం జగన్ అవకాశం కల్పించారు. ఆ 31 మందిలో 29 విజయం సాధించారు. ఐదుగురికి మంత్రి పదవులు ఇచ్చారు. కాపుల ఆరాధ్య దైవం రంగాను చంపిన వారికి.. ముద్రగడ పద్మనాభంను అవమానించిన వారికి మద్దతు చెబుతారో.. కాపులకు మేలు చేసిన వారికి అండగా ఉంటారో మీరే(కాపులను ఉద్దేశించి..) నిర్ణయించుకోవాలని అని మంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపు ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్ మేలు చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాలకు పదవుల్లో పెద్ద పీట వేశారు. కాపు నేస్తం పథకం ప్రవేశ పెట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కులగణన చేపట్టారు. కాపు బిడ్డకు ఎంపీగా పోటీ చేసే అవకాశం సీఎం జగన్ కల్పించారు. కాపులకు సేవ చేసేందుకు మేము ఎప్పుడు ముందు ఉంటాం అని బొత్స ఝాన్సీ అన్నారు. ఇంకా.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీదర్, కొండా రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కురుక్షేత్ర యుద్ధమే

## నిజం గెలవాలి కార్యక్రమంలో భువనేశ్వరి

అనకావల్లి,ఫిబ్రవరి29 మరి కొద్దిరోజుల్లో కురుక్షేత్ర యుద్ధం రాబోతుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. గురువారం జిల్లాలోని రావికమతం మండలం, గంపవాని పాలెం గ్రామంలో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో చనిపోంఓ న కార్యకర్తలను ఓదార్చారు. అనంతరం భువనమ్మ మాట్లా డుతూ.. రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపో తున్నాయని... ఇంతకు ముందు ఆంధప్రదేశ్‌కు మంచిపేరు ఉండేదన్నారు. కానీ ఆంధ్ర పేరు చెబితే గంజాయి, కల్తీ మద్యం, ఇసుక మాఫియా గుర్తుకొస్తున్నాయన్నారు. మన దగ్గర ఉన్న ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని భువనేశ్వరి కోరారు. కాగా... చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెంది భువనేశ్వరి పరామర్శిస్తున్నారు.

# నేటినుంచి ఎపిలో ఇంటర్ పరీక్షలు



అమరావతి,ఫిబ్రవరి29(ఆర్ఎన్ఎ): ఏపీలో మార్చి 1న శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నిముషం నిబంధనతో పాటు, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కాపీచేస్తూ దొరికితే పూర్తిగా డిబార్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. మార్చి 1 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. మార్చి 2న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభంకానున్నాయి. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు, మార్చి 2 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,559 కేంద్రాలను (ఎనిబిఃస ఇలీజీప అఃనిబిఃసబ) ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం 4.73 లక్షల మంది, ఇంటర్ రెండో సంవత్సరం 5.29 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

## అమల్లో నిముషం నిబంధన
## సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

ఇప్పటికే ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను బోర్డు విడుదల చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు సంబంధిత కాలేజీ యాజమాన్యాల ద్వారా పొందవచ్చు. వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు పలు సూచనలు చేసింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని గదుల్లో అధికారులు సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాజరును ఆన్‌లైన్ ద్వారా తీసుకో నున్నారు. అలాగే పరీక్ష పేపర్లకు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. పేపర్‌ను ఎక్కడ ఫొటో తీసినా, స్కాన్ చేసినా వెంటనే వివరాలు తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌తో పాటు తమ కాలేజీ ఐడీ కార్డును కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి. పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే విద్యార్థులు పరీక్షల్లో సమాధానాలు రాసేందుకు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ పెన్నులు మాత్రమే వాడాలి. విద్యార్థులు క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని వెళ్లకూడదు. పరీక్షా కేంద్రాల్లో నిర్దేశించిన సీట్లలో మాత్రమే విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయాలి. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది.

# 2న టిడిపిలోకి వేమిరెడ్డి

అమరావతి,ఫిబ్రవరి29(ఆర్ఎన్ఎ): వైసిపికి రాజానీమా చేసిన వేమిరెడ్డి 2న చంద్రబాబు సమక్షంలో పార్టలో చేరనున్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జోరుగా పర్యటిస్తున్నారు. 'రా కదలి రా' సభల ద్వారా మేనిఫేస్టో లోని అంశాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. ఈ క్రమంలోనే మార్చి 2న నెల్లూరు, గురజాలలో.. 4న రాప్తాడులో పర్యటించనున్నారు. 2వ తేదీ ఉదయం నెల్లూరులో చంద్రబాబు సమక్షంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీడీపీలో చేరనున్నారు. కాగా ఇప్పటి వరకు చంద్రబాబు 22 రా కదలి రా సభల్లో పాల్గొన్నారు. కాగా వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారం రోజుల క్రితం పార్టీని వీడారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు సీఎం జగన్‌కు పంపించారు. నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి, దాంతోపాటే, రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా తాను వదులుకుంటున్నట్లు వేమిరెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు.

# వైసిపిలో చేరిన మాజీ ఐఎఎస్

## సిఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరిక

అమరావతి,ఫిబ్రవరి29(ఆర్ఎన్ఎ): సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్ చేరారు. ఇంతియాజ్ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. గతంలో ఆయన సెర్ప్ సీఈవోగా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా.. కర్నూలు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా ఇంతియాజ్ పేరును సీఎం జగన్ పరిశీలిస్తున్నారు. ముఖ్యనేతలు, ఎమ్మెల్యే, జిల్లా నేతలతో ఆయన అభ్యర్థిత్వంపై జగన్ చర్చిస్తున్నారు. దాదాపు అభ్యర్థిగా ఇంతియాజ్ ఫిక్స్ అయినట్టు కూడా తెలుస్తోంది. దీంతో ఇంతియాజ్‌కు జగన్ నుంచి ఆదేశాలు అందినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఇంతియాజ్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి నేడు సీఎం క్యాంపు కార్యాలయా నికి వెళ్లి వైసీపీ కండువా కప్పుకున్నారు.



# మార్చి నెల 2 తేది ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా..

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 29-.పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చినెల 2వ తేది శనివారం ఉదయం 9గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.శశికళ పేర్కొన్నారు. ఈ మేరకు జాబ్ మేళాకు సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు . నిరుద్యోగ విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20కి పైగా మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా కంపెనీలకు సంబంధించిన ఉద్యోగాలకు అవసరమైన విద్యార్హతలను కలిగిన విద్యార్థులు వారి రెజ్యూమ్ లను సిద్ధం చేసుకోవాలని, ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకొని జాబ్ మేళాలో పాల్గొనవచ్చున్నారు. ఆయా కంపెనీలలో దాదాపుగా 500కు పైగా ఉద్యోగాలను కల్పించడం




జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క కంపెనీకి సంబందించి విద్యార్థులు రెజ్యూమ్ లను వేర్వేరుగా సమర్పించవలసి ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో నంద్యాల జిల్లా పరిదిలోని 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొననున్నారని అన్నారు. వివరాలకు కళాశాల కార్యాలయంలో జాబ్ మేళా సంబంధించిన ప్రతినిధులు గురువయ్య, మహబూబాబాష, 5 0 97033 77803, 77993 37695, 8297 812530 సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రతాప్రెడ్డి, డీఎస్ఓఓ ఏపీఎస్ఎస్ఓసి మెంటర్లు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 01-03-2024

## కుడితిలో పడ్డ ఎలుకలా బిఆర్ఎస్ !

సార్వత్రక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్దం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాలటీటలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎంఎల్ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఎలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్ఎస్ పొత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చన్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా..లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినయోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు అంటున్నారు.

## సోలార్ పవర్ స్కీమ్‌కు క్యాబినెట్ ఆమోదం.. 78వేలు ఇవ్వనున్న కేంద్రం




న్యూఢిల్లీ: సౌర విద్యుత్తుపై కేంద్ర సర్కారు కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి ఇవాళ కేంద్ర క్యాబినెట్ ఆమోదం దక్కింది. సోలాప్ పవర్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసేందుకు కావాల్సిన ఖర్చులో కేంద్ర ప్రభుత్వం సుమారు 78 వేలు ఇవ్వనున్నది. దేశవ్యాప్తంగా దాదాపు కోటి ఇండ్లకు ఈ పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉచిత కరెంటు స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వం దాదాపు 76 వేల కోట్లు కేటాయించింది. రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కొంత ఖర్చును అందివ్వనున్నది. ఫిబ్రవరి 13వ తేదీన ఈ స్కీమ్‌ను ప్రధాని మోదీ లాంచ్ చేసిన విషయం తెలిసిందే.కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఇవాళ మీడియాకు వెల్లడించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇవాళ క్యాబినెట్ భేటీ జరిగిందని, ఉచిత కరెంటు పథకానికి ఆమోదం దక్కిందని, ఈ స్కీమ్ కింద కోటి మంది కుటుంబాలకు 300 యూనిట్ల కరెంటు ప్రతి నెల ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇక 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ బిల్డింగ్‌లపై రూఫ్‌టాప్ సోలార్ పవర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి చెప్పారు.

## సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: సివిల్, క్రిమినల్ కేసుల్లో దిగువ కోర్టు లేదా హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ఉత్తర్వులు ఆరు నెలల తర్వాత ఆటోమేటిక్‌గా రద్దు కావని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. దిగువ కోర్టుల స్టే ఆర్డర్‌లను ప్రత్యేకంగా పొడిగించకపోతే అవి రద్దు అవుతాయన్న 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పుతో తాము ఏకీభవించడం లేదని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది.కాగా, కేసుల పరిష్కారానికి కాలక్రమాన్ని నిర్ణయించడం రాజ్యాంగ ధర్మాసనం, సుప్రీంకోర్టు, హైకోర్టులు మానుకోవాలని రాజ్యాంగ ధర్మాసనం సూచించింది. కేవలం అసాధారణ పరిస్థితులలో మాత్రమే అలా చేయవచ్చని పేర్కొంది. ఈ మేరకు వేర్వేరుగా రెండు



ఏకకాల తీర్పులను గురువారం ప్రకటించింది. సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదని న్యాయమూర్తి ఏఎస్ ఒకా తెలిపారు. అలాగే మార్గదర్శకాలకు సంబంధించి విడిగా, ఏకకాలిక తీర్పును న్యాయమూర్తి పంకజ్ మిథాల్ వెల్లడించారు

## హిమాచల్ లో ముదిరిన సంక్షోభం

### ఆ ఆరుగురిపై వేటు

సిమ్లా, ఫిబ్రవరి 29 హిమాచల్ ప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కి పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేసింది కాంగ్రెస్. ఫిరాయింపుల వ్యతిరేక చట్టం కింద వాళ్లపై ఈ చర్యలు తీసుకున్నట్టు కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ కుల్‌దీప్ సింగ్ పఠానియన్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలు ఎప్పటికప్పుడు నాటకీయంగా మారిపోతున్నాయి. బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రభుత్వం దానికి ఆమోద ముద్ర వేసింది. అంతకు ముందు దాదాపు 15 మంది బీజేపీ ఎమ్మెల్యేలను సభ నుంచి బహిష్కరించింది. సభలో అనవసరంగా గందరగోళం సృష్టిస్తున్నారని స్పీకర్ మండి పడ్డారు. ఇప్పుడు ఫిరాయింపుకి పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేశారు. “కాంగ్రెస్ గుర్తుతో పోటీ చేసి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు ఫిరాయింపుల వ్యతిరేక చట్టం ప్రకారం నిందితులే. వీళ్లకు సభలో కొనసాగే అర్హత లేదని స్పష్టం చేస్తున్నాను. అందుకే వాళ్లపై అనర్హతా వేటు వేస్తున్నాను”– కుల్‌దీప్ సింగ్ పఠానియన్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ఏం జరిగింది..?రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ పోటీ చేశారు. బీజేపీ తరఫున హర్ష్ మహాజన్ బరిలోకి దిగారు. అయితే...ఈ ఓటింగ్ జరిగిన సమయంలో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కి పాల్పడ్డారు. ఫలితంగా బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్ గెలుపొందారు. దీనిపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్ పూర్తైన వెంటనే హరియాణాకి వెళ్లిపోయారు. ఆ తరవాత బీజేపీ నేతలు అసెంబ్లీలో సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రభుత్వానికి బలపరీక్ష నిర్వహించాలని గవర్నర్‌ని కోరారు. ఇప్పుడు ఆరుగురు ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయడం వల్ల కాంగ్రెస్ బలం 40 నుంచి 34కి పడిపోయింది. ఫలితంగా...అక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటికే సుఖ్వీందర్ సింగ్ సుఖు రాజీనామా చేసినట్టు పుకార్లు వచ్చాయి. దీనిపై ఆయన వెంటనే స్పష్టతనిచ్చారు. తాను రాజీనామా చేయలేదని, ఐదేళ్ల పాటు తమ ప్రభుత్వం కొనసాగుతుందని వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం 68 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 35 సీట్లలో విజయం సాధిస్తే ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలవుతుంది. 2022లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 40 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 25 సీట్లకు పరిమితమైంది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో కాంగ్రెస్ బలం మొత్తం 43కి చేరుకుంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల్ని పరిశీలిస్తే...ఒకవేళ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తమ మద్దతుని ఉపసంహరించుకుంటే కాంగ్రెస్ బలం 34కి పడిపోతుంది. అంటే...మ్యాజిక్ ఫిగర్ కోల్పోతుంది. అంటే ప్రభుత్వం కూలిపోతుంది. అయితే...అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు సరిగ్గా జరగవని, ఈలోగానే ప్రభుత్వం కూలిపోతుందని కొంతమంది వాదించారు. కానీ...బడ్జెట్‌ని ప్రవేశపెట్టడమే కాకుండా దానికి ఆమోదం కూడా తెలిపింది సుఖ్వీందర్ సింగ్ సర్కార్. అంతే కాదు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలన్న బీజేపీ కుట్ర పని చేయలేదని సుఖ్వీందర్ తేల్చి చెప్పారు.

## మాస్టర్ ప్లాన్ 2050....

హైదరాబాద్, ఫిబ్రవరి 29వుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండిపడేలా తక్కువ రేటుకు టెండర్లు కట్టబెట్టిన తీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస రేట్ నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని హెచ్ఎండీఏ అధికారులను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి ప్రమేయముంది.. ఏయే సంస్థలున్నాయి.. ఎవరెవరు బాధ్యులెవరో అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ టెండర్లలో జరిగిన అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలను సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రపాలీకి బాధ్యతలు అప్పగించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు ఏవైనా మిస్సయినట్లు గుర్తిస్తే.. వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ నుంచి పూర్తి నివేదిక అందిన తర్వాత కేబినేట్లో చర్చించి ఈ టెండర్ల వ్యవహారాన్ని సీబీఐ లేదా అదే స్థాయి మరో దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామని సీఎం చెప్పారు. బుధవారం సచివాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.టెండర్లకు ముందు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రతి నెలా గరిష్ఠంగా టోల్ వసూళ్లతో ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం వచ్చేదని అధికారులు సీఎం వివరించారు. ఏండ్లకు రూ.18 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని కేవలం రూ.7380 కోట్లకు ఐఆర్ బీ కంపెనీకి ఎలా అప్పగించారని ముఖ్యమంత్రి ఆరా తీశారు.

## ఏఐతో కొలువుల కోత తప్పదు : ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్, 2022 నవంబర్‌లో చాట్‌జీపీటీని ఓపెన్‌ఏఐ లాంఛ్ చేసినప్పటి నుంచి జనరేటివ్ ఏఐ పట్ల టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగుతోంది. ఈ టెక్నాలజీ ప్రజల జీవితాలను మెరుగుపరుస్తుందని, ఉత్పాదకత పెరుగుతుందని కొందరు చెబుతుండగా, న్యూ టెక్నాలజీతో ఉద్యోగాలు కనుమరుగవుతాయని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ఇన్ఫోసిస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ జనరేటివ్ ఏఐ ప్రభావంపై బాంబు పేల్చారు. ఈ టెక్నాలజీతో మనుషులు చేసే ఉద్యోగాలపై వేటు తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ రాకతో భవిష్యత్‌లో కంపెనీలు తక్కువ సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంటాయని చెప్పారు. జనరేటివ్ ఏఐ వంటి న్యూ టెక్నాలజీస్‌తో రాబోయే రోజుల్లో కంపెనీలకు కొద్దిమంది ఉద్యోగులు సరిపోతారని, ఫలితంగా హైరింగ్ కుచించుకుపోతుందని ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, కో హెడ్ (డెలివరీ) సతీష్ హెచ్‌సీ చెప్పారు.మూడు నుంచి ఐదేండ్లలో క్రమంగా ఈ పరిస్థితి నెలకొంటుందని అన్నారు. జనరేటివ్ ఏఐ వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌ను వినియోగించడం ప్రారంభిస్తుండటంతో అవి మరింత మెరుగైన సంస్థలుగా ఎదుగుతాయని, ఫలితంగా సంప్రదాయ ఉద్యోగాల అవసరం వాటికి ఏమాత్రం ఉండదని స్పష్టం చేశారు. ఏఐతో కొలువుల కోత తప్పదనే ఆందోళన నడుమ స్వీడిష్ ఫిన్‌టెక్ కంపెనీ క్లార్నా 700 మంది ఉద్యోగులను తొలగించింది. ఏఐతో ఈ ఉద్యోగాలను రీప్లేస్ చేశామని కంపెనీ వెల్లడించింది.

## టెట్ నిర్వహించి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగుల ఆందోళన




హైదరాబాద్ : టెట్ నిర్వహించిన తర్వతే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగ ఐకాస ఆంధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. ఈ మేరకు గురువారం పాఠశాల కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. నిరుద్యోగుల ఆందోళనకు బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే టెట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం 11,062 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు.వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 పోస్టులు ఉన్నాయి. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తు చేసుకునేవారు ఫీజు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది.

**FORM IV**

Statement about ownership and other Particulars about newspaper **VIBHARE TELUGU DAILY** to be Published in the first issueevery year after the last day of February 2023.

1. Place of Publication : Kurnool
2. Periodicty of its Pulication : Daily (M)
4. RNI No. : **APTEL/2019/77190**
5. Printers Name : **A. VIJAYA BHASKARA REDDY**
   Nationality : Indian
   Address : SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL-518 001 A.P.
6. Publisher Name: **A. VIJAYA BHASKARA REDDY**
   Nationality : Indian
7. Editor's Name : **A. VIJAYA BHASKARA REDDY**
   Nationality : Indian
   Address : AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. A.P
8. Names and Address and Individuals who own the news papers or Share holders holding more than one Percent of the total capital. : **A. VIJAYA BHASKARA REDDY**

I **A. VIJAYA BHASKARA REDDY** hereby declare that the Particulars given above are true to the best of my Knowledge and belief .

Date : 28.02.2023

Sd/-
Signature of Publishers

# ఒక్కరోజుకే ఆగిపోయిన కృష్ణానీరు

తిరుపతి, ఫిబ్రవరి 29, సీఎం జగన్ మోహన్ రెడ్డి హంద్రీనీవా కాలువ దగ్గర ప్రత్యేక పూజలు చేసి? కృష్ణా జలాలను కుప్పంకి తరలించారు. ఇలా తమ ప్రభుత్వం మాత్రమే చేసిందని తెలిపారు. ఇచ్చిన హామీని సీఎం జగన్ నిలబెట్టుకున్నారని వైసీపీ నేతలు, శ్రేణులూ నిన్నంతా సంబరాలు చేశారు. సొంత నియోజకవర్గమైనా, కుప్పంలో చంద్రబాబు చేసిందేమీ లేదనీ, తాము మాత్రం కుప్పంకి అన్నీ చేస్తున్నామని సీఎం జగన్ అన్నారు. తీరా చూస్తే.. కాలువను ప్రారంభించిన 24 గంటల్లోనే హంద్రీనీవా కాలువలో నీళ్లు ఆగిపోయాయి.ఏర్పాటు చేసిన గేట్లను తొలగించేశారు అధికారులు. కాలువలో నీరు లేకపోవడంతో.. అందులోకి దిగిన టీడీపీ నాయకులు ఆందోళనకు దిగారు. ఇదేనా ఎన్నికల వాగ్దానం? ఇదేనా సీఎం జగన్ హామీ అంటూ ఆందోళన చేపట్టారు.హంద్రీనీవా నీటి వ్యవహారం టీడీపీ ? వైసీపీలకు రాజకీయ ఆయుధంగా మారింది. కుప్పంకు నీళ్లు ఇచ్చిన క్రెడిట్ తమదేనంటున్న వైసీపీ, వైసీపీ ది షోఅప్ అంటున్న టీడీపీ. ఇలా రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తాజాగా కుప్పంలో పర్యటించిన సీఎం హంద్రీనీవా నీటిని కుప్పంకు అందించడంతో హంద్రీనీవా ఇష్యూ హాట్ టాపిక్ గా మారిపోయింది.కాలువలో నీరు లేవని చెప్పేందుకు తామే నిదర్శనం అని వారు అంటున్నారు. కాలువలోనే తాము కూర్చున్నామనీ, ఇంతకంటే రుజువు ఏం కావాలని వారు అంటున్నారు. దీనిపై అధికారులు వివరణ ఇవ్వట్లేదు. ఎందుకు గేట్లను తొలగించారో, ఎందుకు నీటి విడుదలను ఆపేశారో స్పష్టం చెయ్యలేదు. ఒక్కరోజులోనే ఇలా జరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ మాత్రం దానికి ఇంత హంగామా చెయ్యాలా? భారీగా ఏర్పాట్లు చేసి, ఈ కార్యక్రమాన్ని ఎందుకు ప్రారంభించారని టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఎన్నికల స్టంట్ అని అంటున్నారు. ప్రభుత్వం దీనిపై స్పందిస్తే గానీ ఎందుకు నీరు ఆపేసిందీ తెలిసే అవకాశం లేదు,672 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం నుంచి కృష్ణమ్మను కుప్పంకు తీసుకొచ్చామన్నారు సీఎం వైఎస్ జగన్. కుప్పంకు నీళ్లు ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా మన్నారు. 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా మూడు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఎందుకు కుప్పంకు నీళ్లు తీసుకుని రాలేదని ప్రశ్నించడంతో ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖిం చాల్సిన సందర్భమన్న సీఎం ఎంతో గర్వపడుతున్నా నన్నారు. లాభాలు ఉన్న పనులే చంద్రబాబు చేశారని ఇది వరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానన్నారు. మరో రెండు రిజర్వాయర్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టామని సీఎం జగన్ తెలిపారు..కుప్పంలో ఒక టిఎంసి సామర్థ్యంతో రెండు రిజర్వాయర్లను రూ. 535 కోట్ల రూపాయలతో నిర్మిస్తామన్నారు. అదనంగా మరో 5 వేల ఎకరాలకు సాగు నీరు లభిస్తుందని, 35 ఏళ్లుగా ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా, మూడు సార్లు సీఎంగా ఎన్నికైన చంద్రబాబు ఎందుకు కుప్పం బ్రాంచ్ కెనాల్ పూర్తి చేయలేక పోయారని సీఎం ప్రశ్నించారు. కుప్పంకే ప్రయోజనం లేని నాయకుడు వల్ల రాష్ట్రానికి ఏమి ప్రయోజనం జరుగుతుందన్న సీఎం. తనకు భారీ వాటాలు ఇచ్చే వారికే ఈ ప్రాజెక్ట్ పనులు ఇవ్వాలని చంద్రబాబు ఆలోచన చేశాడన్నారు. ఎంతో చిత్తశుద్ధితో ఈ పనులు మేము పూర్తి చేశామన్నారు సీఎం జగన్.ఇక కుప్పంలో సీఎం జగన్ వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ కౌంటర్ అటాక్ ఇస్తోంది. కుప్పంకు హంద్రీనీవా క్రెడిట్ తమదేనంటున్న వైసీపీపై మండిపడుతోంది. కుప్పంకు హంద్రీనీవా జలాలు నేనే తెచ్చా అంటూ ప్రజలకు బూటకపు మాటలతో మోసం చేయవద్దని సీఎంకు కౌంటర్ ఇచ్చారు తవ్వి కుప్పంకు జల నిధిని అందించే ప్రయత్నం చంద్రబాబు చేశారన్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో 30 కిలోమీటర్లు కూడా కాలువ తవ్వలేక పోయారని ఆరోపించారు టీడీపీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి.పోలవరం ప్రాజెక్టును విస్మరించి కుప్పంకు నీళ్లు తీసుకురావడం సాధ్యమా అని ప్రశ్నించిన అమర్ ఎన్నికలు దగ్గరవుతున్న వేళ మాటల గారడీ చెయ్యొద్దన్నారు. జగన్ రెడ్డి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కుప్పం అభివృద్ధి పేపర్ ప్రకటనకే పరిమితం అయ్యిందన్నారు. సీఎంగా చంద్రబాబు పులివెందులకు సైతం నీళ్ళు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్నారని గుర్తు చేశారు. ఇరిగేషన్ శాఖపై అవగాహన లేక ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారన్నా మాజీ మంత్రి వైఫల్యాలను జనం మీద రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్లపాటు రివర్స్ గేర్ లో నడిచిన వైసీపీ సర్కార్ పర్యవసానంగా జగన్ కు రిటర్న్ గిఫ్ట్ కు కుప్పం ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు.

## మల్లన్న హుండీ ఆదాయం రూ 5 కోట్ల 62 లక్షల 30 వేల 472 నగదు

శ్రీశైలం, నంద్యాల జిల్లా శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ,పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించగా ఈ లెక్కింపు ద్వారా శ్రీశైల మల్లన్న దేవస్థానానికి 5 కోట్ల 62 లక్షల 30 వేల 472 రూపాయల నగదు రాబడిగా లభించగా ఈ ఆదాయాన్ని గత 49 రోజులలో శ్రీస్వామి అమ్మవార్లకు భక్తులు నగదు రూపంలో సమర్పించినట్టు ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణమ్మ తెలిపారు. ఈ హుండి లెక్కింపులో నగదుతో పాటుగా 398 గ్రాముల 800 మిల్లీ గ్రాముల బంగారం,7 కేజీల 950 గ్రాముల వెండి లభించాయి.

# భీమిలీ.. పై సర్వత్రా ఆసక్తి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 29, ముమ్మడి విశాఖ జిల్లాలోని మరో నియోజకవర్గం భీమిలి. ఇప్పటి వరకు ఇక్కడ 16 ఎన్నికలు జరిగాయి. రానున్న 17వ ఎన్నికకు ఈ నియోజకవర్గం సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల సరళిని పరిశీలిస్తే ఆరుసార్లు తెలుగుదేశం, ఆరుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 2,21,575 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,08,412 మంది ఉండగా, మహిళ ఓటర్లు 1,13,159 మంది ఉన్నారు. ఇక్కడ అత్యధికసార్లు ఆర్‌పీఎస్డీపీఎన్ రాజు వవిజయం సాధించారు. నాలుగుసార్లు ఇక్కడి నుంచి గెలుపొందారు. పీవీజీ రాజు మూడుసార్లు విజయాన్ని దక్కించుకున్నారు. 1952లో తొలిసారి ఈ నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కె సూర్యనారాయణ తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన జీవీకేవీ రావుపై 987 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో పీఎస్పీపీ నుంచి పోటీ చేసిన జీకే రాజు తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన జీకేవీ రావుపై 7487 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1960లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పీవీజీ రాజు ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆర్ మజుందార్‌పై 17,910 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పీవీజీ రాజు మరోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన జి రామానాయుడుపై 9332 ఓట్ల తేడాతో విజయాన్ని సాధించారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పీవీజీ రాజు మూడోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఎంఏ రావుపై 17,316 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సూర్యనారాయణ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఏఎన్ కోటపై 6002 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి జగన్నాథరాజు తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్(రెబల్) కేఎస్ఎస్ఆర్ దేవిపై 21,355 ఓట్ల తేడాతో విజయం పొందారు. 1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన పి ఆనంద గజపతిరాజు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డీజే రాజుపై 39,666 ఓట్ల తేడాతో గెలుపొందారు. 19985లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్డీపీఏఎన్ రాజు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వి శేషగిరిరావుపై 34,145 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1989లో టీడీపీ నుంచి మరోసారి ఆర్ఎస్డీపీఏఎన్ రాజు విజయం దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కేవీవీ సూర్యనారాయణపై 32,214 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో నాలుగోసారి ఆర్ఏపీస్డిపీఏఎన్ రాజు విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కె శంకరరావుపై 24,828 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కర్రి సీతారామ్ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్‌డీపీఎన్ రాజుపై 241 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2009 ఎన్నికల్లో పీఆర్‌పీ నుంచి పోటీ చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన ఆంజనేయరాజుపై 6310 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన గంటా శ్రీనివాసరావు ఇక్కడ విజయం సాధించారు. వైసీపీ నుంచి బరిలోకి దిగిన కర్రి సీతారామ్‌పై 37,226 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇక్కడ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన సబ్బం హరిపై 9712 ఓట్ల తేడాతో విజయం సాధించారు. వచ్చే ఎన్నికల్లో భీమిలి నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఎవరు బరిలోకి దిగుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. సిటింగ్ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు గడిచిన ఎన్నికల్లో గెలిచిన తరువాత మంత్రిగా క్యాబినెట్‌లో పని చేశారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు వైసీపీ నుంచి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే, ఇక్కడి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ పోటీ చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. టీడీపీ నుంచి ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా రాజాబాబు ఉన్నారు. గంటా శ్రీనివాసరావు ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అధిష్టానం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# అమ్మ సెంటిమెంట్ లో భువనేశ్వరి



తిరుపతి, ఫిబ్రవరి 29, నారా భువనేశ్వరి...ఎన్టీఆర్ కుమార్తెగానే కాదు.. టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి. లోకేష్ తల్లి.. అంతకు మించి బాలకృష్ణ సోదరి.. బ్రాహ్మణి అత్తగారు.. అవే ఆమెకు ఇప్పటి వరకూ ఉన్న ట్యాగ్‌లైన్లు. కేవలం వ్యాపారాలకే పరిమితమయ్యే వారు. ఏనాడూ రాజకీయాల జోలికి వచ్చేవారు. తన తండ్రి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కానీ, భర్త చంద్రబాబు పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసినా ఏనాడూ ఆమె రాజకీయాల జోలికి రాలేదు. అసలు పాలిటిక్స్ గురించి ఆమెకు తెలియదనే అనుకున్నారంతా. ఎందుకంటే ఎప్పుడూ బయటకు వచ్చే మహిళ కాదు. కేవలం కుటుంబ పరమైన బాధ్యతలను నిర్వహించే ఒక మహిళగా ఆమెకు గుర్తింపు ఉంది. . అంతేకాదు హెరిటేజ్ ఫుడ్స్ ను సమర్థవంతంగా నడిపిన పారిశ్రామికవేత్తగా కూడా ఆమెకు పేరుంది. హెరిటేజ్ సంస్థలను కొన్నేళ్లుగా చూసుకుంటున్నా ఆమె ఎప్పుడూ ఏపీ రాజకీయాల జోలికి రాలేదు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆమె అప్పుడప్పుడు సీఎం నివాసానికి వచ్చి వెళ్లారు తప్ప పూర్తి కాలం విజయవాడలోనూ ఉండింది లేదు. ఒకరకంగా చెప్పాలంటే భువనేశ్వరికి రాజకీయాలంటే ఆమెకు గిట్టదనే అనుకోవాలి. తన సోదరి పురంద్రీశ్వరి వేర్వేరు పార్టీల్లో కీలక పదవుల్లో ఉన్నప్పటికీ ఆమెను ఒక సోదరిగానే చూశారు తప్ప రాజకీయ చర్చలు కూడా ఎప్పుడూ జరిపింది లేదు. అలాంటి పురంద్రీశ్వరి గత ఏడాది కాలంగా ఏపీ రాజకీయాల్లో తిరుగుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కుప్పం బాధ్యతలను మాత్రం ఆమె చూసుకుంటారు. కేవలం కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు తరుపున ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తుంటారు. చంద్రబాబు టీడీపీ అధినేతగా రాష్ట్రమంతటా పర్యటించాల్సి రావడంతో భువనేశ్వరి కుప్పంలో చంద్రబాబు గెలుపు కోసం శ్రమిస్తూ వచ్చారు. కుప్పం నియోజకవర్గాన్ని తన అత్తవారిల్లుగా భావించి దానినే కార్యక్షేత్రంగా చేసుకుని ఎన్నికల సమయంలోనే ఆమె ప్రచారం చేస్తూ వస్తున్నారు. అమరావతిలో రాజధాని రైతుల ఆందోళనలకు మాత్రం చంద్రబాబుకు తోడుగా వచ్చి మద్దతుగా నిలిచారు. అంతకు మించి టీడీపీతో ఆమెకు ప్రత్యక్ష సంబంధం ఏదీలేదనే చెప్పాల్సి ఉంటుంది. ఏడాది నుంచి... కానీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్టయిన నాటి నుంచి భువనేశ్వరి ఒక రకంగా టీడీపీలో యాక్టివ్ అయ్యారు. ఎలాగంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ వస్తున్నారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కోస్తాంధ్ర, రాయలసీమ ఇలా ఒక్కటేమిటి అన్ని జిల్లాల్లో భువనేశ్వరి పర్యటిస్తున్నారు. ఒకరకంగా పార్టీ కోసమే కాకుండా తన భర్త చంద్రబాబు, కుమారుడు లోకేష్ రాజకీయాలకు ఆమెకు అండగా నిలుస్తున్నారు. మదర్ సెంటిమెంట్ తోనూ, ఫ్యామిలీ అటాచ్‌మెంట్ కోసం ఆమె ఈసారి టీడీపీ ఎలాగైనా అధికారంలోకి రావాలని గట్టిగానే శ్రమిస్తున్నారు. మరి భువనేశ్వరి ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందన్నది చూడాల్సి ఉంది.

# రాజంపేట నుంచి నల్లారి

కడప, ఫిబ్రవరి 29,మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పదేళ్ల గ్యాప్ తర్వాత తన లక్‌ను పొలిటికల్‌గా పరీక్షించుకోనున్నారు. ఈసారి ఆయన రాజంపేట నుంచి బరిలోకి దిగనున్నారు. బీజేపీలో ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన రాష్ట్ర విభజన ఎట్టిపరిస్థితుల్లో జరగదని చెప్పుకొచ్చారు. ఆఖరి బాల్ ఉందంటూ ఏపీ ప్రజలకు ఎప్పటికప్పుడు చెబుతూ వచ్చారు. అయితే రాష్ట్ర విభజన జరగడంతో ఆయన సొంత పార్టీ పెట్టుకున్నారు. సమైక్యాంధ్ర పార్టీ పేరుతో అభ్యర్థులను బరిలోకి దింపినా ఆయన మాత్రం పోటీకి దూరంగా ఉన్నారు. పీలేరులో తప్పించి ఎక్కడా ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కలేదు. . తర్వాత కొంతకాలం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాత్రం 2018 ప్రాంతంలో టీడీపీలో చేరారు. అయితే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఏపీకి కూడా పెద్దగా రాలేదు. పూర్తిగా హైదరాబాద్ కు మాత్రమే పరిమితమయ్యారు. తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా యాక్టివ్ గా లేరు. ఏదో ఉన్నామంటే ఉన్నారని పించారు. కానీ ఉన్నట్లుండి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ఇక దేశంలో అధికారంలోకి రాలేదని భావించిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీలో చేరిన తర్వాత అప్పుడప్పుడు కొద్దిగా కనిపిస్తూ తాను యాక్టివ్ గానే ఉన్నారని అనిపించుకుంటున్నారు కేంద్ర మంత్రివర్గంలో... 2009లో పోటీ చేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆ తర్వాత ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే ఇప్పుడు మరోసారి ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అయితే ఇందులో నల్లారికి రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి దాదాపు దశాబ్దకాలంగా పదవులకు దూరంగా ఉన్నారు. మరోసారి రాజకీయంగా అధికారంలోకి రావడం గ్యారంటీ అని భావిస్తున్న తరుణంలో తాను రాజంపేట నుంచి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయితే మాజీ ముఖ్యమంత్రిగా తనకు ప్రాధాన్యత ఉంటుందని, కేంద్ర మంత్రి పదవి లభిస్తుందన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. అందుకే ఆయన ఈసారి పోటీకి సిద్ధమయినట్లు తెలిసింది. ఈసారి టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కూడా ఉండటంతో గెలుపు కూడా పెద్ద కష్టం కాదని అంచనా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వేసుకుంటున్నారు. తన గెలుపు, కేంద్ర మంత్రి పదవిని కాసేపు పక్కన పెట్టినా, తన చిరకాల ప్రత్యర్థిపై పగ తీర్చుకునేందుకు ఇదే మంచి సమయమని ఆయన భావిస్తున్నట్లు తెలియవచ్చింది. రాజంపేట పార్లమెంటు నుంచి తన ప్రత్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిధున్ రెడ్డిని ఓడించే ఛాన్స్ తనకే దక్కుతుందన్న ఆశతోనూ ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి 2014, 2019 ఎన్నికల్లో మిధున్ రెడ్డి విజయం సాధించారు.

# ఈ సారి మాములుగా లేదుగా

విజయవాడ, ఫిబ్రవరి 29, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల వేడి రాజుకుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రచారం స్పీడ్ పెంచడంతో పాటు అభ్యర్థుల విషయంలో శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వైసీపీ అధినేత జగన్ ఇటీవల ఆరు జాబితాల్లో కొన్ని నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటిం చగా.. చంద్రబాబు కూడా 94 మంది అభ్యర్థులను ప్రకటించారు. లోక్‌షభ నియోజకవర్గాల సీట్లను మాత్రం ప్రకటించలేదు. అంతర్గత చర్చల్లో పోటీ చేసే వారికి క్లారిటీ ఇచ్చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏలూరు పార్లమెంటు సీటు విషయంలో నాలుగు దశాబ్దాల రికార్డును చంద్రబాబు, జగన్ ఇద్దరూ బ్రేక్ చేయనున్నారు. ఈ సీటును రెండు పార్టీలు బీసీల్లో బలమైన యాదవ వర్గానికి కేటాయించనున్నాయి. . వైసీపీ నుంచి సిట్టింగ్ ఎంపీ కోటగిరి శ్రీధర్ ఈసారి తాను పోటీ చేయనని ముందే చెప్పడంతో జగన్ బీసీల్లో బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన కారుమూరి సునీల్‌ను రంగంలోకి దింపారు. సునీల్ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తనయుడు కావడం విశేషం. ఆయన తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ఈ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో యాదవ కమ్యూనిటీ ఓట్లే 1.60లకు పైగా ఉన్నాయి.అందుకే వైఎస్ జగన్ ఏరికోరి యాదవ సామాజికవర్గంతో పాటు ఆర్థికంగా బలమైన నేత సునీల్ కుమార్ ను రంగంలోకి దింపారన్న టాక్ జిల్లాలో బలంగా నడుస్తుంది వైసీపీ యాదవ వర్గం నేతను దింపుతుందని తెలిసిన టీడీపీ కూడా అలెర్ట్ అయ్యింది .తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక ఈ 40 ఏళ్లలో ఏలూరు పార్లమెంటు సీటును ఆ పార్టీ ఎప్పుడూ కమ్మ వర్గానికే కేటాయిస్తూ వస్తోంది. గత ఎన్నికల్లో ఓడిన మాజీ మంత్రి మాగంటి బాబును కాదని చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం కంఠమనేని వారిగూడెంకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గోరుముచ్చు గోపాల్ యాదవ్‌ను రంగంలోకి దించుతోంది. గోరుముచ్చుకు ఆర్థిక వనరులు రెడీ చేసుకోవాలని అధిష్టానం క్లారిటీ ఇవ్వడంతో ఆయన ఆ పనుల్లో బిజీగా ఉన్నారు. గోపాల్ కూడా తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగుతున్నార. ఆయన పూర్తిగా రాజకీయాలకు కొత్త.ఏలూరు పార్లమెంటు సీటును ప్రధాన పార్టీలు బీసీలకు ఇదే ఫస్ట్ టైం. టీడీపీ 40 ఏళ్లలో కమ్మ సామాజికవర్గాన్ని దాటి వెళ్లలేదు. వైసీపీ రెండు ఎన్నికల్లోనూ ఓసీలకు ఓ సారి కాపు, మరోసారి వెలమలకు సీటు ఇచ్చింది. ప్రజారాజ్యం మాత్రం 2009లో యాదవ వర్గానికే చెందిర కొలుసు రెడ్డయ్య యాదవ్ ( కొలుసు పార్థసారథి తండ్రి)కి ఇచ్చింది. ఇక ఇప్పుడు జగన్, చంద్రబాబు ఇద్దరూ బీసీలకు ఇవ్వడం.. పైగా ఇద్దరు యాదవులే కావడంతో ఈ సారి ఏలూరు పార్లమెంటు సీటు నుంచి తొలిసారి యాదవ్ వర్గం నేత లోక్‌సభలో అడుగు పెట్టబోతున్నారు. అయితే అది ఏ పార్టీ నుంచి అన్నదే చూడాలి.హిందూపురంపై ఆసక్తిఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం ఎంపీ టికెట్ కోసం బీజేపీలో పోటీ నెలకొంది. ఓ వైపు సుదీర్ఘకాలం బీజేపీలోనే కొనసాగుతున్న నాయకుడు, మరోవైపు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసే స్వామిజీ ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏపీ బిజెపి ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పరిపూర్ణానంద స్వామిజీ హిందూపురం నుంచి సీటు ఆసక్తికరంగా మారింది.ఏపీ బీజేపీలో సామాన్య కార్యకర్త నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడి వరకు ఎదిగిన విష్ణువర్ధన్ రెడ్డి హిందూపురం బీజేపీ ఎంపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. హిందూపురం స్థానికుడైన తాను బీజేపీ ఎంపీ టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. 30 ఏళ్లుగా బీజేపీలో ఉంటున్న తనకు ఎంపీ టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానంటున్నారు.

# రెండు ఎంపీలపై క్లారిటీ

విజయవాడ, ఫిబ్రవరి 29, నెల్లూరు, కర్నూలు లోక్‌సభ స్థానాల అభ్యర్థులకు సంబంధించి వైఎస్ఆర్సీపీ ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయా స్థానాలలో కొత్తవారిని బరిలో దింపే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ తరుపున నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు శరత్ చంద్రారెడ్డిని బరిలో దించాలని వైసీపీ అధిష్టానం ఆలోచిస్తోంది. అరబిందో ఫార్మా డైరెక్టర్‌గా ప్రస్తుతం శరత్‌చంద్రారెడ్డి కొనసాగుతున్నారు. అయితే నెల్లూరు వైసీపీ సీనియర్ లీడర్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో శరత్ చంద్రారెడ్డిని బరిలోకి దింపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమచారం. మరోవైపు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డి నిందితునిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఎపీ టికెట్ ఇవ్వాలా లేదా వేరేవారిని ఎవరైనా బరిలో నిలపాలా అనే దానిపైనా కూడా వైసీపీ పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ మీద అసంతృప్తితో ఎంపీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి త్వరలోనే సైకిల్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఇప్పటికే టీడీపీ నేతలు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో ఆయన టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో కర్నూలు ఎంపీ అభ్యర్థిగా ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్‌ను బరిలో నిలపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమాచారం. ఇంతియాజ్ అహ్మద్ ప్రస్తుతం సెర్ప్ సీఈవోగా, సీసీఎల్ఏ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. టికెట్ ఖరారయ్యే పక్షంలో ఆయన తన పదవికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. దీనిపైనా ఒకట్రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నారు.అయితే కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా ఇటీవల మంత్రి గుమ్మనూరు జయరాంను వైసీపీ అధిష్టానం నియమించింది. ఆలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన.. మరోసారి అసెంబ్లీకి పోటీ చేయాలని భావించారు. కానీ అధిష్టానం మాత్రం ఆయన్ని లోక్‌సభ బరిలో నిలపాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో పార్టీ మీద అసంతృప్తితో ఉన్న గుమ్మనూరు జయరాం అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. త్వరలోనే ఈయన కూడా టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది.

## అయూస్మాన్ కార్డుల పంపిణీ :మెప్మా సీఎంఎం విజయ భాస్కర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 29-- పట్టణంలో మూలసాగరం. పార్కు రోడ్ ప్రాంతాల్లో అయూస్మాన్ కార్డులను పంపిణీ చేసామని మెప్మా సీఎంఎం విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పురపాలక సంఘం పరిధిలో ఈ నెల 23 వ తేది నుండి 29 వ తేది వరకు మొత్తము 7 రోజులు 14 లొకేషన్ లలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం లు నిర్వహించామని అన్నారు . చివరగా ఈ రోజు గురువారం మూల సాగరం, పార్క్ రోడ్ ప్రాంతాలలో ఈ కార్యక్రమం నిర్వహించామని ఈ కార్యక్రమం లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన పేదల కోసం కనీస సదుపాయాల కల్పన, సాధికారతపైమహిళలకుభరోసా,అయుస్మాన్ భారత్, సామాజిక భద్రత,ఆహార భద్రతవంటిఅంశాలపై అవగాహన కల్పించడం అయినదని మరియు 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయుటలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు . ఈ వార్డ్ కు సంబందించిన లబ్ధిదారుల కు అయూస్మాన్ కార్డ్ లు పంపిణీచేశారు . ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది , మెప్మా సిబ్బంది , మహిళలు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఎస్పీకి ఫిర్యాదుకు. మాట్లాడాలి అనుకున్న పోన్ 9154987020




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 29-నంద్యాల జిల్లా ప్రజలు పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, సెంట్రల్ కంప్లైంట్ సెల్ గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నెంబర్ కు ఫోన్ చేసి, లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధృవపత్రమును వాట్సాప్ ద్వారా తెలియజేయవ వచ్చును అన్నారు . ఆన్లైన్ మోసాలకు సంబంధించి, జాబ్ ఇప్పిస్తామని మోసం చేసిన, బిట్ కాయిన్స్ సంబంధించి, లోన్ యాప్ ల్లో మోసపోయిన, మరి ఏ ఇతర సైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930 నెంబర్ కు , లేదా సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్సైట్లో గాని, జిల్లా సైబర్ క్రైమ్ విభాగానికి సంబంధించి 9154987034 నంబర్ గాని ఫోన్ చేసి సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

### ఏపిటీఎఫ్ నాయకుల డిమాండ్







విభారె న్యూస్ ఎమ్మిగనూరు మా ప్రతినిధి ఫిబ్రవరి 29-.ప్రభుత్వము ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర అనాసక్తి కనబరుస్తూన్నదని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు .గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘ పిలుపును అందుకొని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మిగనూరు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో తాలూకా స్థాయి ధర్నా శిబిరాన్ని జిల్లా ఉపాధ్యక్షులు కాసింజీ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు పొందవలసిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో మంజూరు చేయడం లేదు సరి కదా మంజూరు అయిన వాటి బకాయిలు విడుదల చేయడంలో తీవ్రజాప్యం ప్రదర్శిస్తుందని, వారు దాచుకున్న సొమ్మును వారి అవసరాల కొరకు వాడుకునే విషయంలో కూడా నిధులు మంజూరు చేయడంలో తీవ్రంగా కాలయాపన జరుగుతుందని తెలిపారు.జిల్లా సబ్ కమిటీ సభ్యులు కాసింజి, వెంకటేశ్వర్లు, రంగనాథులు మాట్లాడుతూ ఒక్కసమస్య కూడా పరిష్కారం కాకుండానే ఏపీజేఏసీ 'చలో విజయవాడ' ను వాయిదా వేయడాన్ని ఖండిస్తూ తక్షణమే ఐఆర్ 30% ప్రకటించాలని, సిపిఎస్ స్థానంలో ప్రవేశపెట్టాలని చూస్తున్న జిపిఎస్ ని పూర్తిగా వ్యతిరేకిస్తూ. పాత పెన్షన్ విధానాన్ని అన్ని రకాల ఉద్యోగస్తులకు అమలు చేయాలని, 11వ పిఆర్సి బకాయిలను మరియు పెండింగ్లో ఉన్నటువంటి మూడు డి ఏ లను తక్షణమే విడుదల చేయాలన్నారు . ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ పెన్షనర్ అసోసియేషన్ బాధ్యులు పోలుకంటయ్య మాట్లాడుతూ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ను పాత పద్ధతిలో 10% మరియు 15% ప్రకారము చెల్లించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య శెట్టి మాట్లాడుతూ జడ్పీ పి ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, లోన్లను తక్షణమే మంజూరు చేయాలని, సిపిఎస్ ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వ వాటా మ్యాచింగ్ గ్రాంట్ ను తక్షణమే చెల్లించాలని, విద్యా రంగంపేట గొడ్డలి పెట్టు అయినా 117 జీవో తక్షణమే రద్దు చేయాలని, ప్రాథమిక విద్యాభ్యాసాన్ని మాతృభాషలో బోధించాలని మొదలైన డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా ఒ రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరుశురాముడు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు హేమంత్ కుమార్, సీనియర్ కార్యకర్తలు రామన్న, బీఎస్ రామాంజనేయులు, వీరభద్ర ఆచారి, సుగుణ కుమార్, చాంద్బాషా, హరికృష్ణ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఉరుకుందు, ప్రవీణ్ కుమార్, బసవరాజ,శ్రీనివాసులు, శివకుమార్, అంపయ్య, ప్రతాప్ సిన్హా, హుస్సేన్, భీమేష్, మైలే మల్లికార్జున,ఓ.ఔ మల్లికార్జున, ముక్కరన్న, సత్యనారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఒక్క సారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వండి

### అభిరుచి మధు బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 29-వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. రాష్ట్రంలో నే కాకుండా కనీసం నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులు ఎక్కడ జరగలేదని అభివృద్ధే శూన్యం అని బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు అన్నారు . ప్రజాపోరు యాత్రలో భాగంగా గురువారం నాడు కానాల. రైతు నగరం. ఆర్ ఆర్ హోటల్. సాయిబాబా నగర్. గిరినాద్ సెంటర్. స్టేట్ బ్యాంక్ కాలనీ యందు కూడలిలో భాజపా నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు ఈ సందర్భంగా అభిరుచి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి బటన్లు నొక్కడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రం ఖజానా దివాలా తీసిందన్నారు. అప్పు చేసి పప్పులు బెల్లాలు మాదిరిగా పంచడం గొప్ప పని కాదన్నారు. సంపద సృష్టించి పంచాలని హితవు పలికారు. జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు . ఎక్కడ చూసినా ప్రజలు బిజెపి నాయకులకు పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికు తున్నారు . శిల్పా మోహన్ రెడ్డి , రవి చంద్ర కిషోర్ రెడ్డి కి రాజకీయంగా దుష్ట పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. భాజపాకు అవకాశమిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర న్ని నంద్యాలను అభివృద్ధి చేస్తామన్నారు. భాజపా నాయకులు కశెట్టి చంద్రశేఖర్, స్వాతి, గంగాధర్, రామకృష్ణారెడ్డి, గురుబ్రహ్మ మేడా మురళీధర్. శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 29-నంద్యాల పట్టణంలో గురువారం కమిషనర్ నిరంజన్ రెడ్డి రోటరీక్లబ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కమిషనర్ వెంట ఎమ్ ఈఈ రమణ మూర్తి. రూట్ ఆఫీసర్స్. బీఎల్వోలు ఉన్నారు . ఈ సందర్భంగా కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు .

## ప్రశాంతం గా కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఎన్నికలు





---కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గా కల్లె చంద్రశేఖర్ శర్మ---విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి ఫిబ్రవరి 29-కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ప్రశాంతం వాతావరణం లో పూర్తి అయ్యాయని, సంఘం అధ్యక్షులుగా కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శిగా ఊ.ఐ.రాజశేఖర్ రావు కోశాధికారి గా ఉ మాధవ ప్రభు లతో పాటు ఉపాధ్యక్షులు1) కురాడి మురళీధర కల్కూరా,2) మాదిరాజు వెంకట రామ మనోహర్,3) కె. శ్రీధర్ పడిల్లయ, సహాయ కార్యదర్శులు 1) కె.వి. భాస్కరరావు,2)పి.ఉమేష్, 3) ఆమంచి విశ్వేశ్వర శర్మ , కార్యనిర్వాహక కార్యదర్శులు 1) కే.జీ. ప్రభాకరరావు,2) కే. పద్మనాభరావు,3) సంబరాజు దుర్గాప్రసాద్,4) బోయినపల్లి శివరామ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు 1)కనకాపురం సోమనాథమూర్తి, 2) ఇనగండ్ల సూర్యనారాయణ,3) కే. సంజీవ కుమార్,4) హరిహరనాదం దేవి ప్రసాద్,5) పోరికిన రాఘవేంద్ర ,6) హెచ్. కె. నారాయణ రావు, 7)మంకాలసుబ్రహ్మణ్యం శాస్త్రి,8) కోరికన విశ్వనాథ రావు,9)వి.వీరప్రసాద్,10) అప్పల రాజు వాణి ప్రకాష్ శ్రీనాథ్,11) ఇస్కాల నాగరాజు,12) పెను గొండ సుందరరామ శర్మ,13) కరణం గురు రాజా రావు,14) సముద్రాల శ్రీధర్,15) ఒ.దామోదరరావు,ఎన్నిక అయ్యారని ఎన్నికలఅధికారి హెచ్ కె మనోహర రావు తెలిపారు.చాలా కాలం కోర్ట్ లో కేసు ఉన్నందున ఎన్నిక నిర్వహణ ఆలస్యం అయినదని తెలిపారు.ఎన్నిక అయిన సభ్యులు అందరు సంఘ అభివృద్ధికి, బ్రాహ్మణలలోఐకమత్యంపెంపొందించిసత్ ప్రవర్తన తో సమాజం లో అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శం గా నిలవాలని కోరారు.

## డాక్టర్ శాంతయ్య పదవి విరమణ..



.విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 29 గొర్రెల పెంపకం దారుల శిక్షణ ఉపసంచాలకులు డాక్టర్ పి శాంతయ్య పదవి విరమణ పొందినందుకు గాను గురువారం డోన్ పట్టణంలోని గొర్రెల పెంపకం దారుల శిక్షణా కేంద్రంలో సన్మానసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోన్ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, వైద్యులు హరీష్, హుస్సేన్ భాష, భాను, లైవ్ స్టాక్ అసిస్టెంట్ మహమ్మద్ రఫీ, ఆఫీస్ సబార్డినట్ మహమ్మద్ షేక్షావలి, మహేంద్ర బాబు, డేటా ఎంట్రీ ఆపరేటర్ నవ్య తదితరులు డాక్టర్ పి శాంతయ్యకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి మెమొంటోలను బహూకరించి సన్మానించడం జరిగింది.

## దైవజనులు ఆత్మీయ సమ్మేళనం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 29 డోన్ డివిజన్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక డేవిడ్ నగర్ బాప్టిస్ట్ చర్చి నందు దైవజనుల ఆత్మీయ సమావేశం జరిగినది. శనివారం నాడు సికింద్రాబాద్ సెంట్ థామస్ కేథడ్రల్ నందు జరిగిన కీబోర్డ్ ప్లేయింగ్ కాంపిటీషన్లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ ఆగస్టీన్ దండంగి ఆధ్వర్యంలోఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది. డోన్ పట్టణమునకు చెందిన పాస్టర్ ప్రవీణ్ నగదాని, మాస్టర్ జోనాథన్ పాల్గొని అవార్డులు సాధించినందుకు క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ వారు శాలువా మెమొంటోలతో ఇరువురిని ఘనంగా సత్కరించారు. వివిధ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల విజయానికి దైవజనులు ప్రత్యేకంగా ప్రార్థించారు.

# 2 ఎకరాల 50 సెంట్ల మునిసిపల్ స్థలం అన్యాక్రాంతంపై రగడ

**ప్రతిపక్ష లీడర్ మాబు వలి ఆధారాలతో సహా కౌన్సిల్ లో నిలదీత మున్సిపాలిటీ నుండి ఒక్క రూపాయి లంచం తిన్నట్లు నిరూపిస్తే దేనికయినా సిద్ధం: చైర్మన్ మాబున్నిసా**





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 29-నంద్యాల పట్టణంలో సర్వే నెం 2313/1 లో విస్తీర్ణం 14.42 సెంట్లు మునిసిపాలిటీ కలిగి ఉంది. నంద్యాల మున్సిపల్ భూమి దాదాపుగా 50 కోట్లు విలువగల భూమి. దానిలో 2.40 సెంట్ల స్థలాన్ని 43 ప్లాట్లుగా విభజించి ప్రభుత్వ భూమిని బినామిలతో8మందికి రిజిస్టర్ చేసినారని దీని వెనక మున్సిపల్ అధికారులు, సబ్ రీజిస్ట్రార్ల పాత్ర ఉందని మున్సిపల్ కౌన్సిల్లో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతనతో కమిషనర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. అజెండా చదివిన వెంటనే దానికి ఆమోదం తెలిపిన తర్వాత మున్సిపల్ చైర్మన్ మాబునిసా మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలకు ఆమె వివరణ ఇచ్చారు. తాను మునిసిపల్ నిధులలో ఎటువంటి గోల్మాల్ చేయలేదని, తన నిజాయితీని శంకించాల్సిన అవసరం లేదని, తాను అవినీతికి పాల్పడి ఉంటే ఎంతదాకా అయినా సిద్ధంగా ఉన్నానని కౌన్సిల్ సాక్షిగా తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి మాట్లాడుతూ తన వద్ద అన్నిఆధారాలున్నాయని, 2022వ సంవత్సరంలో ఒక వ్యక్తి హైకోర్టు ఆర్డర్ తెచ్చుకొని, జిపి చేసుకుంటుంటే మున్సిపల్ అధికారులు నిద్రపోతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు కోర్టుకు ఎందుకు నివేదించి అక్రమ రిజిస్టర్ లను ఆపలేకపోయారని ప్రశ్నించారు. ఇండిపెండెంట్ కౌన్సిలర్ శ్యాంసుందర్లాల్ మాట్లాడుతూ అసలు హైకోర్టు ఆర్డర్ ఏముంది ? మున్సిపల్ అధికారులు హైకోర్టుకు ఎటువంటి నివేదికలు సమర్పించారో బహిర్గతం చేయాలని ప్రశ్నించారు. 12 వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్. వైస్ చైర్మన్ పామ్ షావలి. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ మహబూబ్ వలి. అధికారులను నిలదీస్తు ఛైర్ పర్సన్ మాబున్నిసాకు వివరించారు. దీనిపై ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ మామీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, నేను ఎలాంటి అవినీతి చేయలేదన్నారు. హెచ్చరించారు. శ్యాంసుంధర్ లాల్ మాట్లాడుతూ ప్రతి నామినేటెడ్ పనులను కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ సూర్య నారాయణ రెడ్డి కే అప్పజెప్పడం అంతర్యమేమిటని ప్రశ్నించారు. అమృత్ పథకం ద్వారా కొత్త టెక్నాలజీ తో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి. మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. ఆర్ ఓ వెంకట కృష్ణ. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. రెజ్వాన. మెప్మా సీ ఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190